GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

GST IN - 36FDKPS 1308PZX

అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్

- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్

tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter

ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం

దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :

8919710365 కు కాల్ చేయండి

సంపుటి : 7 | సంచిక : 34 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 06-10-2024 | పేజీలు : 3




## మూసీ పరీవాహక ప్రాంత..

# నిరుపేదలెవరూ నిరాశ్రయులు కాబోరు

- ప్రత్యామ్నాయం కల్పించే బాధ్యత ప్రభుత్వంది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మూసీ పరీవాహక ప్రాంత నిరుపేదలెవరూ నిరాశ్రయులు కాబోరని, వారందరికీ ప్రత్యామ్నాయం కల్పించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రివర్ బెడ్, బఫర్ జోన్ లో ఉన్న వారందరికీ మంచి ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. ఈ విషయంలో కొందరు రెచ్చగొటే ప్రయత్నం చేస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని అన్నారు.**

**టీ మీడియా, అక్టోబర్ 5,హైదరాబాద్ బ్యూరో :**
స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) గారి 95వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. వెంకటస్వామి ని స్ఫూర్తిగా తీసుకుని నిరుపేదలందరికీ ఒక మంచి జీవితాన్ని, మంచి వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.మూసీ పక్కన మగ్గుతున్న నిరుపేదల కోసం ఈ ప్రభుత్వం బ్రహ్మాండమైన ప్రణాళికలు తీసుకొస్తోందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీనిచ్చారు. హైదరాబాద్ నగరాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. నగరంలో 12 నుంచి 14 వందల ఫీట్ల లోతుల్లోకి బోరు వేస్తే తప్ప నీళ్లు పడే పరిస్థితి లేదని చెప్పారు. మూసీ కాలుష్యం కారణంగా నల్గొండ ప్రజలు విషాన్ని దిగమింగుకుని బతుకుతున్నారు.నిరుపేదలను ఆదుకోవడానికి ప్రతిపక్ష నేతల సూచనలు కూడా తీసుకోవడానకి ఒక సమావేశం ఏర్పాటు చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి, హైదరాబాద్ ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ముఖ్యమంత్రి గారు సూచించారు.ఆనాడు వెంకటస్వామి వేలాది మంది పేదలకు గూడు కల్పించారు. సింగరేణి మూతపడే దశకు చేరుకున్న దశలో దాన్ని కాపాడటానికి ఎంతో కృషి చేశారు.మహనీయుడు వెంకటస్వామి ఆకాంక్షించినట్టు తమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టి ఆదిలాబాద్ కు నీరందిస్తాం. అభివృద్ధిలో ఆదిలాబాద్ తో పాటు పెద్దపల్లి జిల్లాకు ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. ప్రజా ప్రభుత్వం కాకాను సమున్నతంగా గౌరవిస్తూ వారి జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహిస్తోందని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు మల్లు రవి గారు, గడ్డం వంశీకృష్ణ గారు, అనిల్ కుమార్ యాదవ్ గారు, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం గారు, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి గారు, గడ్డం వినోద్ గారు, కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారు, కేఆర్ నాగరాజు గారు, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ గారు, సీపీఐ నాయకుడు చాడ వెంకట్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్‌లో మరో దారుణం

## పదేళ్ల బాలికను వదలని కామాంధులు

### పోలీస్ స్టేషన్‌కు నిప్పు



**టి మీడియా, అక్టోబర్ 5, కోల్‌కతా:**
పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మరోసారి రగిలిపోతోంది. కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ లేడీ డాక్టర్ కేసు మరువక ముందే మరో దారుణం వెలుగులోకి వచ్చింది. దక్షిణ 24 పరగణాస్ జిల్లాలోని జయనగర్‌లో పదేళ్ల బాలిక మృతదేహం లభ్యం కావడంతో కలకలం రేగింది. శుక్రవారం(అక్టోబర్ 4) సాయంత్రం నుంచి కనిపించకుండా పోయిన బాలికపై తొలుత అఘాయిత్యానికి పాల్పడి, ఆపై హత్య చేసి మృతదేహాన్ని చెరువులో విసిరివేసినట్లు గ్రామస్థులు ఆరోపించారు. అత్యాచారం, హత్యపై స్థానికులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. స్థానికులు పోలీసు పోస్టుకు నిప్పుపెట్టి, పోలీసు వాహనాలను ధ్వంసం చేసి రాళ్లు రువ్వారు. అనంతరం అగ్నిమాపక దళం వచ్చి మంటలను ఆర్పేందుకు ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితిని ఎదుర్కొనేందుకు %=ఖాఖీ% బలగాలు మోహరించాయి. పోలీసులు ప్రతీకారం తీర్చుకుని టియర్ గ్యాస్ షెల్స్‌ను ప్రయోగించారు.శుక్రవారం రాత్రి మహిషామరి ప్రాంతంలోని చెరువులో బాలిక మృతదేహం లభ్యమైంది. బాలిక మధ్యాహ్నం కోచింగ్ సెంటర్‌లో చదువుకునేందుకు వెళ్లిందని.. నాలుగో తరగతి విద్యార్థిని అని కుటుంబ సభ్యులు తెలిపారు. కానీ ఆమె కోచింగ్ సెంటర్ నుండి ఇంటికి తిరిగి రాలేదు. బాలిక కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు మహిషామరి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. అయితే తమ ఫిర్యాదుకు పోలీసలు ప్రాధాన్యత ఇవ్వలేదని కుటుంబసభ్యులు ఆరోపించారు. జయనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఫిర్యాదు విన్న పోలీసులు చర్యలు తీసుకుని ఉంటే చిన్నారిని రక్షించేవారని కుటుంబీకులు వాపోతున్నారు.చిన్నారి మృతదేహాన్ని గుర్తించిన గ్రామస్తులు ఆగ్రహంతో పోలీస్ స్టేషన్‌ను ముట్టడించి నిరసనకు దిగారు. మహిషామరి పోలీసు పోస్టుపై ప్రజలు చీపుర్లు, కర్రలు, వెదురుతో దాడి చేశారు. పోలీస్ స్టేషన్ లోపల విధ్వంసం సృష్టించారు. పోలీసు శిబిరానికి నిప్పు పెట్టారు. ఈ ఘటనలో ముఖ్యమైన పత్రాలు దగ్ధమయ్యాయి. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది. మరోవైపు, ఆ ప్రాంత ప్రజలను శాంతింపజేసేందుకు పోలీసు ఉన్నతాధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

కాగా, నిందితులను అదుపులోకి తీసుకున్నామని అదనపు ఎస్పీ పన్వర్ గోస్వామి తెలిపారు. ఇప్పటి వరకు ఒకరిని మాత్రమే అరెస్టు చేశారు. విచారణలో ఇంకెవరైనా ఉన్నారా లేదా అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం, ఈ ప్రాంతంలో పరిస్థితిని సాధారస్థితికి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని పోలీసు సూపరింటెండెంట్ పాలశ్‌చంద్ర ధాలీ తెలిపారు. పోలీసు బృందం మొత్తం ఇక్కడ ఉంది. మహేశ్మరి పోలీస్ క్యాంపు వ్యవహరించిన తీరుపై విచారణ ప్రారంభించామన్నారు. బాలిక ఎక్కడ నుంచి అదృశ్యమైంది? అతడిని చివరిగా చూసింది ఎవరనే సమాచారం సేకరించారు. నిందితుడిని కూడా గుర్తించారు. మూడు నాలుగు గంటల్లోనే అతడిని అరెస్టు చేశారు. అతను నేరం అంగీకరించినట్లు ఎస్పీ తెలిపారు.అలాగే పోలీసు క్యాంపుకు నిప్పు పెట్టిన ఘటనలో నిందితులను గుర్తించి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. హత్యకు ముందు బాలికపై అత్యాచారం జరిగిందా లేదా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన తర్వాతే ఈ విషయంపై దర్యాప్తు అధికారులు స్పష్టత ఇవ్వనున్నారు.

## ఎగ్జిట్ పోల్స్..

# హర్యానాలో కాంగ్రెస్ హవా

### జమ్మూ కశ్మీర్‌లో అధికారం ఎవరిదో

**టీ మీడియా, అక్టోబర్ 5,ఢిల్లీ :**
జమ్మూ కశ్మీర్, హర్యానా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. జమ్మూ కశ్మీర్‌లో మూడు దశల్లో జరగ్గా.. నేటితో ముగిసింది. ఇక హర్యానాలో ఒకే విడుదల పోలింగ్ జరిగింది. ఈ నెల 8న ఫలితాలను ఎన్నికల సంఘం ప్రకటించనున్నది. ఓటింగ్ ముగిసిన నేపథ్యంలో పలు సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు విడుదలయ్యాయి. హర్యానాలో ఈ సారి బీజేపీకి పరాభవం తప్పదని.. కాంగ్రెస్‌దే హవా అని పలు సర్వేలు పేర్కొన్నాయి. ఇక జమ్మూ కశ్మీర్‌లో సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని పీపుల్స్ పల్స్ సౌత్ సర్వే చెప్పింది. హర్యానాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసే




మిగతా 3లో..

## అడవి తల్లి ఒడిలో

# రక్తపు మరకలు..

### ఎన్‌కౌంటర్‌లో 40 మంది మావోయిస్టులు హతం

**టి మీడియా, అక్టోబర్ 5,ఛత్తీస్‌గఢ్:** దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లతో భారీ మావోయిస్టులు హతమవుతున్నారు. మవోయిస్టులను ఏరివేసేందుకు పోలీసులు ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నారు. వారిని పూర్తిగా అంతమొందించేందుకు అడవుల్లో జల్లెడ పడుతున్నారు. గత కొద్ది రోజులుగా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి మావోయిస్టులను మట్టుబెడుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్ కౌంటర్లో భారీగానే మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై భద్రతా బలగాలు శుక్రవారం భారీ ఆపరేషన్ నిర్వహించాయి. దంతేవాడ-నారాయణపూర్ జిల్లా సరిహద్దులో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 40 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. ఇప్పటివరకు 30 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు భారీ సంఖ్యలో ఆటోమేటెడ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని అబుజ్మద్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్-దంతెవాడ సరిహద్దులోని మాద్ ప్రాంతంలో నక్సలైట్ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.నక్సలైట్లు పెద్ద ఎత్తున బీభత్సం సృష్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్న పక్కా సమాచారంతో పెద్ద ఎత్తున భద్రతా బలగాలు రంగంలోకి దిగారు. అయితే జవాన్లు రావడం చూసి నక్సలైట్లు కాల్పులు ప్రారంభించారు. సైనికులు కూడా ప్రతీకారం తీర్చుకున్నారు.

భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 30 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు భద్రతా బలగాలు తెలిపాయి. నిన్న ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో 40 మంది హతమైనట్లు అంచా వేయగా, ఇంకా ఎక్కువ మందే హతమై ఉంటాయరని బలగాలు భావిస్తున్నాయి. ఎంత మంది నక్సలైట్లు హతమయ్యారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలం చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో విచారణ కొనసాగుతోంది.



### మావోయిస్టు అగ్రనేతలు

నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్లు సమాచారం. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబళ్ల కేశవరావు, మిలిటరీ కమిషన్ ఇనఛార్జ్ ఆశన్న కూడా ఉన్నట్లు సమాచారం. అయితే నంబళ్ల కేశవరావు, ఆశన్న హతమయ్యారా? లేక తప్పించుకున్నారా? అనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. వీరి ఆచూకీపై పోలీసులు ఇంకా స్పందించలేదు.

### 171 మంది మావోయిస్టులు హతం

ఈ ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు దంతెవాడ, నారాయణపూర్‌తో సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 171 మంది మావోయిస్టులను హతమార్చాయని పోలీసు అధికారులు తెలిపారు.2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో మావోయిస్టులను అంతమొందించేందుకు ప్రభుత్వం కొత్త వ్యూహాన్ని రూపొందించింది. దీని కింద మరో 4 సీఆర్పీఎఫ్ బెటాలియన్లను బస్తర్‌లో మోహరిస్తున్నారు. బస్తర్‌లోని వివిధ జిల్లాల్లో సుమారు 4 వేల మంది సైనికులు నక్సల్ ఫ్రంట్‌లో మోహరిస్తారు. వీటిలో జార?ండ్ నుంచి 3, బీహార్ నుంచి 1 బెటాలియన్‌లను పంపుతున్నారు.



## తిరుమల ప్రశాంతత .. నమ్మకం కాపాడుదాం

- రాజకీయాలకు తావివ్వొద్దు
- వీఐపీ హడావిడి తగ్గించండి
- టిటిడి అధికారులతో చంద్రబాబు

**టి మీడియా, అక్టోబర్ 5,తిరుమల:**
పవిత్రతను, నమ్మకాన్ని కాపాడేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, భక్తుల ప్రశాంతతకు ఎక్కడా భంగం కలగకూడదని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు తిరుమలలో ఆయన పర్యటించారు. లక్షలాది మంది భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన వకుళామాత సెంట్రలైజ్డ్ కిచెన్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. అంతకు ముందు పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షజరిపారు.మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో, వివిధ విభాగాల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల పవిత్రతను కాపాడే అంశంలో సీఎం సూచనలు చేశారు. తిరుమల కొండపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయాలకు తావివ్వొద్దని అధికారులను సీఎం ఆదేశించారు. టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకోవాలని ప్రతి భక్తుడికి అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలని ఆదేశించారు. భక్తుల సూచనల ఆధారంగా టీటీడీ సేవలు అందించాలన్నారు. ఒక్క టీటీడీ లోనే కాకుండా అన్ని ఆలయాల్లో భక్తుల నుంచి సూచనలు తీసుకోవాలని మంత్రి ఆనం కి సూచించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెబుతున్నారని ఇదే విధానం ఎల్లప్పుడూ కొనసాగాలని అధికారులను సీఎం ఆదేశించారు.ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలని సూచించారు. తిరుమల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. భవిష్యత్ నీటి అవసరాలకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతానికి పైగా పెంచాలన్నారు. అటవీ సంరక్షణ, అడవుల విస్తరణకు

మిగతా 3లో..

# రైతుల సంక్షేమానికి నిరంతరం పాటుపడాల

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**టి మీడియా, అక్టోబర్ 5,బిక్కనూర్:**



రైతుల సంక్షేమానికి మార్కెట్ కమిటీ పాలకవర్గం నిరంతరం పాటు పడాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చెప్పారు. శనివారం బిక్కనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ పాతరాజు, వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామితో పాటు పాలకవర్గ సభ్యుల చేత ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. వాటిని రైతులకు అందించే విధంగా పాలకవర్గం పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు.

కామారెడ్డి జిల్లాలో ఆదర్శ మార్కెట్ కమిటీగా తీర్చిదిద్దాలని చెప్పారు. రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించాలని తెలిపారు. మార్కెట్ కమిటీలో అన్నిరకాల వసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఇందుకోసం ఎలాంటి సమస్యలున్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని పాలకవర్గ సభ్యులతో పాటు అధికారులను ఆయన ఆదేశించారు. గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. రెండు లక్షల లోపు రైతుల రుణమాఫీ చేయడం జరుగుతుందని చెప్పారు. గత ప్రభుత్వం లక్షలోపు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రెండు లక్షలకుపైన ఉన్న రైతుల రుణమాఫీ త్వరలోనే చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని అన్నారు. పేదల కోసం ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో లక్షల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం నిజమైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షట్కర్ మాట్లాడుతూ%ొ% ఇచ్చిన మాట తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి మోసం చేశారని ఆరోపించారు. అన్నివర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500 కు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని చెప్పారు. నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల సంక్షేమానికి పాటుపడాలని ఆయన సూచించారు. రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూడాలన్నారు. అనంతరం నూతనంగా ఏర్పడిన పాలకవర్గాన్ని వారు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బిక్కనూర్, దోమకొండ, బీబీ పేట, రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రమేష్, యాదవ రెడ్డి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి తిరుమల గౌడ్, డీసీసీబీ మాజీ డైరెక్టర్లు లింగాల కిష్ట గౌడ్, సిద్ధి రాములు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వారదులుగా అధికారులు పని చేయాలి

- జిల్లా పరిషత్ ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**టీ మీడియా, అక్టోంబర్ 5, వనపర్తి బ్యూరో :**



ప్రభుత్వ అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా పని చేయాలని ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీఓ లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.ప్రత్యేకంగా రాయితీ గ్యాస్ సిలిండర్లా వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికి రాయితీ అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.గృహజ్యోతి పథకం కింద చేపట్టిన కరెంట్ జీరో కరెంట్ బిల్లు ను సైతం ప్రతి ఒక్క వినియోగదారునికి ఉపయోగపడేలా మండల స్థాయిలోని ఎంపీడీవోలందరు దృష్టారించి లబ్ధిదారులకు రాయితీ అద్దెల చూడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పంచాయతీరాజ్, జిల్లా పరిషత్ ల ఆధ్వర్యంలో చేపట్టిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని ఈఈ మల్లయ్య, డిఈ బండారి శ్రీనివాస్ లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు ఎంపీలు పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరిపేద కుటుంబానికి అండ

**టీ మీడియా ,అక్టోబర్ 5,పటాన్చెరు:**



నియోజకవర్గంజిన్నారం మండలం దాదిగూడ గ్రామానికి చెందిన వడ్డేపల్లి యాదగిరి గత మూడు సంవత్సరాలు నుండి డయాసిస్ లో బాధపడుతూ చనిపోవడం జరిగింది. చనిపోయిన వారు నిరిపేద కుటుంభం అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ డాదిగుడా గ్రామ పెద్దలు తెలుపగా వారి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించినదుకు దాదిగూడ గ్రామ ప్రజలు నీలం మధు ముదిరాజ్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్ మాజీ వర్డ్ నంబర్లు కోరి దేవేందర్ మోత కృష్ణ ఎంకిరి రవి గంగు సత్యనారాయణ, వడ్డేపల్లి శ్రీనివాస్, నగేష్ గువ్వ రమేష్ కొరివి రమేష్ , యాదగిరి మధు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రప్రసాద్ కుమార్తె కన్నుమూత

- చంద్రబాబు, పవన్ సంతాపం

**టి మీడియా, అక్టోబర్ 5,హైదరాబాద్ :**



సీనియర్ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ ఇంట్లో విషాదం చోటుచేసుంది. ఆయన కుమార్తె గాయత్రి (38) గుండెపోటుతో కన్నుమూశారు. శుక్రవారం హఠాత్తుగా గుండెపోటు రావడంతో వెంటనే హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. కుమార్తె మరణంతో రాజేంద్ర ప్రసాద్ కుటుంబం తీవ్ర విషాదంలో ఉంది. కుమార్తె మరణంతో రాజేంద్రప్రసాద్ కన్నీరుమున్నీరవుతున్నారు. రాజేంద్రప్రసాద్ కు ఏపీ సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హీరో జూనియర్ ఎన్టీఆర్ సానుభూతి తెలియజేశారు.

**చంద్రబాబు సంతాపం :** రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి (38) మరణం దిగ్భ్రాంతి కలిగించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. "సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి చిన్న వయసులోనే అకాల మరణానికి గురికావడం అత్యంత దురదృష్టకరం. ఈ విషాద సమయంలో ఆ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను. గాయత్రి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని కోరుకుంటున్నాను" అని చంద్రబాబు సంతాపం తెలియజేశారు.

## 41 మంది ఐఎఫ్ఎస్ అధికారులు బదిలీ

**టి మీడియా, అక్టోబర్ 5,అమరావతి :**

ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా 41 మంది ఐఎఫ్ఎస్ అధికారులను బదిలీ చేస్తూ శుక్రవారం రాత్రి సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా పీసీసీఎఫ్ కేడర్ అధికారుల నుంచి డీఎఫ్ఓ కేడర్ అధికారులు అంతా బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లనున్నారు. ముఖ్యంగా రాష్ట్ర అటవీ శాఖ ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న పీసీసీఎఫ్ కేడర్ అధికారులను ఇతర విభాగాలకు సర్కార్ బదిలీ చేసింది. అదేవిధంగా ప్రస్తుతం జిల్లాలో ఉన్న డీఎఫ్ఓల స్థానంలో ఇతర అధికారులు రానున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఆయిల్ ఫెడ్, గిడ్డంగుల శాఖలో పనిచేసిన శ్రీకంఠనాథరెడ్డిని విశాఖపట్నం చీఫ్ కన్జర్వేటర్ పోస్టు నుంచి బదిలీ చేసి ఆయనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం వెయిటింగ్ పెట్టింది. వెంటనే ఆయనను జీఏడీ లో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా చిత్తూరు జిల్లా డీఎఫ్ఓగా విధులు నిర్వర్తించిన చింతా చైతన్యకుమార్ రెడ్డి ని కూడా జీఏడీ లో రిపోర్టు చేయాలని సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, ఇంత పెద్ద మొత్తంలో ఐఎఫ్ఎస్ లు బదిలీ అవ్వడం ఇదే మొదటిసారి అని అటవీ శాఖలో చర్చ జరుగుతోంది.

## ఎన్టీఆర్ గృహ నిర్మాణాలపై అవగాహన సదస్సు

**టీ మీడియా, అక్టోబర్ 5, మహానంది:**



తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరైన ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను రీ వెరిఫికేషన్ చేయాలని హౌసింగ్ ఏఈ షభివుల్లా పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని అధ్యక్షతన ఎన్టీఆర్ గృహ నిర్మాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. 2014-19 సంవత్సరంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద మంజూరైన లబ్ధిదారుల వివరాలను వెరిఫికేషన్ చేయాలన్నారు.గృహ నిర్మాణాలు ఏఏ దశలో ఉన్నాయే, తదితర వివరాలు యాప్ లో నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా,ఈఓఆర్డి నాగేంద్రుడు,టిడిపి మహానంది మండలాధ్యక్షుడు ఉల్లి మధు,టిడిపి నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, క్రాంతి కుమార్ యాదవ్,కాకర్ల శివ,కిట్టు,హరినాథ్ రెడ్డి,దస్తగిరి,అధికారులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను కలిసిన టిడిపి నాయకులు

**టీ మీడియా, అక్టోబర్ 5, మహానంది:**



మహానంది మండలంలో ఎంపీడీవో యండి.మహబూబ్ దౌల,ఈఓఆర్డి పీ.నాగేంద్రుడు, హౌసింగ్ ఏఈ బి.షభివుల్లా నూతనంగా బాధ్యతలు చేపట్టారు. శనివారం అధికారులను టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహానంది మండలం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని,మండల అధ్యక్షుడు ఉల్లి మధు,టిడిపి నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి,కాకర్ల శివ, క్రాంతి కుమార్ యాదవ్,దస్తగిరి,వెంకట రాముడు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ పండుగ

- శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్

**టీ మీడియా, అక్టోబర్ 5, వనపర్తి బ్యూరో :**



బతుకమ్మ పండుగ సందర్భంగా పట్టణ కేంద్రంలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో విద్యార్థులతో కలిసి శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. విద్యార్థుల్లో పండుగ ఉత్సాహాన్ని నింపుతూ వారితో మమేకమైన ఆయన బతుకమ్మ ఆడటంతో అందరిలోనూ ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు, ముఖ్యంగా ఆడ బిడ్డలకు బతుకమ్మ, దసరా %-% విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం ఈ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రకృతిలో లభించే తీరొక్క పూలను సేకరించి వాటిని అందంగా వలయాకృతిలో పేర్చి అమ్మవారు ఆ పార్వతీదేవికి ప్రతిరూపమైన గౌరమ్మను ప్రతిష్టించి కొలిచే అద్భుతమైన పండుగ ఈ బతుకమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన జిల్లెల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 5, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో ఐదుగురికి జి నందిని , కే వెంకటమ్మ , వి. మల్లమ్మ, ముదావత్ శంకర్ , చంద్రశేఖర్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి నేరుగా లబ్ధిదారుల ఇంటి దగ్గరికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్ర ప్రసాద్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్,గంజాయి రమేష్, డాక్టర్ నరేందర్ గౌడ్, దామోదర్ రెడ్డి, దేవన్న యాదవ్, బాల్ రెడ్డి, వాస నాగేశ్వర్, వెంకట్రాములు గౌడ్, యాదయ్య, మూజహీద్, అజీమ్, ఎల్ల గౌడ్,బాలరాజ్, వెంకట్,రాజు,భరత్ సాగర్, ఆంజనేయులు, రాజేందర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, భాస్కర్ , గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ రాజకీయ వైషమ్యాలను సృష్టిస్తుంది

- బిఆర్ఎస్ నాయకులు

**టీ మీడియా, అక్టోబర్ 5, వనపర్తి బ్యూరో :**

ప్రజల గుండెల్లో నిరంజన్ రెడ్డి పట్ల ఉన్న అభిమానాని, చేసిన అభివృద్ధిని మర్పించలేరు.నిరంజన్ రెడ్డి మీద కోపంతో దసరా దీపావళి కోసం ఏర్పాటు చేసిన నూతన వాణిజ్య వర్గాల ఫ్లెక్సీలు కూడా తొలగించడం అన్యాయం.కాంగ్రెస్ పార్టీ కక్ష్యపూర్తి చర్యలతో రాజకీయ వైషమ్యాలను సృష్టిస్తుంది. నిరంజన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను 24గంటలు గడవకముందే తొలగించడం వికృత చర్య అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు.నిరంజన్ రెడ్డి స్వగృహంలో శినివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి మరచి ఇచ్చిన వాగ్దానాలు మరచి పొద్దున లేస్తే నిరంజన్ రెడ్డినీ తిట్టడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. నిరంజన్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో అభివృద్ధి తప్ప కక్ష్యపురిత చర్యలకు పాల్పడలేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బి.ఫాం మీద గెలిచి కనీస మర్యాద లేకుండా నిరంజన్ రెడ్డి ఫ్లెక్సీలు తొలగించడం నీతిమాలిన చర్య అని దుయ్యబట్టారు. గతంలో ఫ్లెక్సీలు ఎవరు ఏర్పాటు చేసిన వారం రోజులు వాళ్లకు సమయం ఇచ్చామని అన్నారు. కనీస సమాచారం ఇవ్వకుండా ఫ్లెక్సీలు తొలగించడం కాంగ్రెస్ పార్టీ పరాకాష్టకు నిదర్శనం అని అన్నారుపట్టణ అధ్యక్షులు పి రమేష్ గౌడ్ మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి జన్మదినం అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించి 125యూనిట్ల రక్తం సేకరించారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.వనపర్తిలో రాజకీయ పార్టీలు హుందాగా వ్యవహరించేవని కానీ నేటి పాలకులు కక్ష్యపూర్తిగా 24 గంటల్లో నిరంజన్ రెడ్డి అభిమానులు కట్టిన ఫ్లెక్సీలు తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో మేము కూడా ఛైర్మెన్ పదవి చేశామని ఈవిధంగా చేయడం దురదృష్టకరం అని అన్నారు.వాకిటి.శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వైషమ్యాలను సృష్టిస్తుంది అని మేము ఏనాడు ఇటువంటి చర్యలకు పాల్పడలేదని అన్నారు.వివేకానంద విగ్రహం దగ్గర మేము ఏర్పాటు చేసుకున్న హోర్డింగ్ నందు ఎమ్మెల్యే ఫ్లెక్సీ కట్టినా మేము హుందాగా వున్నామని అన్నారు.ఫ్లెక్సీలు తొలగించడం అనాగరిక చర్య అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి, ఉంగ్లమ్. తిరుమల్, స్టార్.రహీమ్ఇమ్రాన్ సూర్యవశం.గిరి, జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము, సునీల్ వాల్మీకి,వజ్రాల.రమేష్,తోట.శ్రీను పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

- ఎంవైఎస్ మినీ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే చేతుల మీదగా ఐడీ కార్డుల పంపిణీ
- వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబటి స్వామి

**టీ మీడియా , అక్టోబర్ 5, వనపర్తి బ్యూరో:**



జర్నలిస్టులందరు ఐక్యతతో ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబటి స్వామి అన్నారు. శనివారం పట్టణంలోని ఎంవైఎస్ మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వనపర్తి ప్రెస్ క్లబ్ సభ్యులకు ఈ నెల 8న ఐడీ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. కొంతమంది స్వార్థ జర్నలిస్టు సంఘాల నాయకులు జర్నలిస్టు లను విభజించి పాలిస్తూ ఐక్యతకు విఘాతం కల్గిస్తున్నారని ఆయన చెప్పారు. అవకాశ వాద జర్నలిస్టు సంఘాల నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గత పది నెలల కింద వనపర్తి జిల్లా నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పడిందని ఆయన చెప్పారు. అప్పటి నుంచి జర్నలిస్ట్ లకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్నామని ఆయన చెప్పారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తాన్నామని ఆయన వెల్లడించారు. ప్రెస్ క్లబ్ లో దాదాపు 65 మంది వరకు ఉన్నారని ఆయన చెప్పారు. అయితే, ప్రస్తుతం 55మందికి ఐడీ కార్డులు పూర్తి అయ్యాయని ఆయన చెప్పారు. ఈ నెల 8న పట్టణంలో ని ఎంవై ఎస్ మినీ ఫంక్షన్ లో ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదగా ఐడి కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐడి పంపిణీ కార్యక్రమంలో జర్నలిస్టు సోదరులందరు విధిగా పాల్గొనాలని ఆయన కోరారు. ఐక్య మత్యంగా ఉండి న్యాయమైన జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించుకుందాని ఆయన పిలుపు నిచ్చారు. వనపర్తి ప్రెస్ క్లబ్ కమిటీ సమావేశం ఈనెల 8 (మంగళవారం ఉదయం 10:30 గంటలకు) పట్టణంలోని ఎంవైఎస్ మినీ ఫంక్షన్ హాల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులకు ఐడి కార్డుల పంపిణీ చేసే కార్యక్రమం జరుగుతుందని జర్నలిస్టు సోదరులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ అంశాలతో కూడిన వినతిపత్రం ఎమ్మెల్యేకు ఇవ్వడం జరుగుతుం దన్నారు. కాబట్టి ప్రెస్ క్లబ్ లో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడు ఈ కార్యక్రమంల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ కమిటీ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, ఉపాధ్యక్షులు రవి ప్రసాద్, అంజనేయులు యాదవ్, కోశాధికారి రామకృష్ణారెడ్డి, కార్యదర్శి కడమంచి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ నీరే సురక్షితమైనది

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 5, వనపర్తి బ్యూరో :**




మంచినీటి సహాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలి. శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఎమ్మెల్యే. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే తాగునీరు ఎంతో ఆరోగ్య దయకమని మిషన్ భగీరథ నీరు తాగడం వలన మనందరం ఆరోగ్యంగా ఉంటామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ మంచినీటి సహాయకుల నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ మహేష్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు రవి కిరణ్ , ఈ ఈ మేఘారెడ్డి, డిఈ హరీష్ , ఎంపీడీవో అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఎన్నికలు నిర్వహించాలి

- ఘనంగా రక్షణ దీక్షా దినం

**టీ మీడియా, అక్టోబర్ 5, వనపర్తి బ్యూరో :**



టీజీఎస్ ఆర్టిసి కార్మికులు జరిపిన 55 రోజుల చరిత్రత్మాక సమ్మె 5 సంవత్సరాలు పూర్తి చేసుకొని 2024 అక్టోబర్ 5 న 6 వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్నది. ఈ సందర్భంగా గత 5 సంవత్సరాలుగా మన వనపర్తి డిపో ముందు అక్టోబర్ 5 వ తేదిన " ఆర్టిసి రక్షణ - కార్మికుల దీక్షా దినంగా పాటిస్తు, అమరులు అయిన 32 మందికి వనపర్తి డిపో ముందు శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి త్యాగాలను, ఐక్య పోరాటం అనుభవాలను గుర్తు చేసుకున్నారు. శనివారం టిఎస్ ఆర్టిసి వనపర్తి డిపో దగ్గర టిఎస్ ఆర్టిసి వనపర్తి డిపో ముందు 2019 సమ్మె సందర్భంగా ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగినది. అమరవీరుల చిత్రపటానికి ఈ నెలలో రిటైర్డ్ అవుతున్న జిఎం కృష్ణ, ఏడిసి పూల దండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించుకోవడం జరిగినది విద్యుత్తు బస్సులను సంస్థనే కొనుగోలు చేసి సంస్థలు రిక్రూట్మెంట్ చేయాలని కార్మికులకు రావలసిన వివిధ రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని కార్మికులకు రావలసిన 173 నెలల డి ఏ అరియర్స్ ఇవ్వాలని ఆర్టీసీలో సంఘాల పైన నిషేధాన్ని ఎత్తివేసి ఎన్నికలు నిర్వహించాలని మొదలగు డిమాండ్లను కార్మికులు కోరుతున్నారు. సమ్మె సందర్భంగా మొట్టమొదటగా డి శ్రీనివాస్ రెడ్డి డ్రైవర్ మరణంతో స్టార్ట్ అయిన ఆ మారణ హోమం 36 మంది 36 మంది ప్రాణాలర్పించడం జరిగింది. జోహార్ ప్రాణాలర్పించిన కార్మికులందరికీ జోహార్ జోహార్. ఈ కార్యక్రమంలో %ు×%2 బాల్ రెడ్డి. మాచుపల్లి కృష్ణయ్య లు. ఎంఎన్ రావు , రాములు, చారి వనపర్తి డిపో జేఏసీ నాయకులు ఏ కృష్ణయ్య ,బి కే విశ్వనాథ్, భాస్కర్ చలపతి రెడ్డి, ఎం డి . ఖయ్యూం , నాగేశ్వర్, రమేష్ మెకానిక్ , డ్రైవర్ కండక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పురస్కారం

**టీ మీడియా, అక్టోబర్ 5, అమరచింత:**




ప్రముఖ కవయిత్రి, హిందీ పాఠశాల సహాయకురాలు బండారు సునీత ఉమ్మడి పాలమూరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ విద్యా మిషన్ సమావేశ మందిరంలో జరిగిన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంఅహల్య భాయ్ హోల్కర్ త్రి శతాబ్ది జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర 'సామాజిక సమరసత వేదిక' వారు నిర్వహించిన కార్యక్రమంలో అమరచింత ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని బండారు సునీతను శాలువా ,మెమొంటో, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉందని ఆ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ముఖ్యమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. . అవార్డు రావడం వల్ల తమపై మరింత బాధ్యత పెరిగిందని , విద్యార్థుల పురోగతిలో ఇంటివద్ద తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకమని బండారు సునీత అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర విద్యా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్ర సింగ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడంతో పాటు తెలంగాణలో సేవలు అందజేస్తున్న వారిని గుర్తించి సన్మానించడం మంచి సంప్రదాయమనీ, నిర్వాహకులు డాక్టర్ శ్రీనివాస్ అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గన్నోజు శ్రీనివాస్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర శర్మ, జిల్లా పిఆర్టియు సంఘ నాయకులు మదన్మోహన్ యాదవ్, సుధాకర్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, మండల విద్యాధికారులు కృష్ణయ్య, వెంకటాజి, రాజు నాయక్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హైడ్రా, మూసి ఒక మహా యజ్ఞం..

- జిల్లాలకు విస్తరిస్తాం..
- రాష్ట్ర మంత్రి వర్గంలో నిజామాబాద్‌కు త్వరలో చోటు
- మీడియాతో చిట్ చాట్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**టీ మీడియా, అక్టోబర్ 5,కంఠేశ్వర్:**
హైడ్రా మూసి ఒక మహా యజ్ఞంలా కొనసాగుతుందని, అది ఆపే ప్రసక్తి ఉండదని, హైడ్రా ఆపితే హైదరాబాద్ మరో వాయనాడ్ అవుతుందని, హైడ్రాను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరింపచేస్తామని, పేద ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందుకు కొనసాగుతుందని టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం నగరంలోని హైదరాబాద్ రోడ్లో గల వంశీ ఇంటర్నేషనల్ హొటల్లో విలేకరుల తో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర మంత్రి వర్గంలో నిజామాబాద్ కు త్వరలో చోటు దక్కుతుందని అన్నారు. అందుకు అనుగుణంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని తెలియజేశారు. నిజామాబాద్ జిల్లాకు మరో మెడికల్ కళాశాలను ఏర్పాటు కోసం కృషి చేస్తానని తెలియజేశారు. డిచ్పల్లిలోని సీఎంసీ భవనంలో నూతన కాలేజీ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. 2025 నాటికి మెడికల్ కాలేజీ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. నిజాంషుగర్స్ను తెరిపించేందుకు అధ్యయనం కొనసాగుతోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పారు. నిజామాబాద్ ను స్మార్ట్ సిటీ జాబితాలో ఉండాలని కానీ, కొందరి అసమర్థత వల్ల అవకాశం దక్కలేదన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడున్నర లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తా అన్న హరీష్ రావు మాట తప్పారు అని అన్నారు. జిల్లాలో విద్యా వైద్యం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. నామినేటెడ్ పదవుల పందేరం త్వరలోనే జరుగుతుంది. పార్టీ కోసం కష్టపడ్డ వారికి అవకాశం లభిస్తుంది. సవాలు విసిరి వెనక్కి తగ్గారు.అమెరికాలో కేటిఆర్ చదివాడా, లేదా సర్టిఫికెట్ కొన్నాడా అని అంటూనే కేటీఆర్ పై కోపం తో కొండా సురేఖ అలా మాట్లాడడం జరిగిందని పీసీసీ సూచన తో వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నారు అని తెలియజేశారు. త్వరలో నామినేటెడ్, పార్టీ పదవుల భర్తీ చేయనున్నారు అని తెలియజేశారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఎంతటి వారినైనా హైడ్రా వదిలిపెట్టదని తమ కుటుంబ సభ్యులు అబ్జర్వ్ చేసిన పార్టీ నాయకులు కబ్జా చేసిన కూల్చి వేయాల్సిందేనని ఈ సందర్భంగా తెలియజేశారు.

## కాకా జయంతి వేడుకలు

- నిరంతరం పేదల కోసమే కాకా ఆరాటం



**టీ మీడియా, అక్టోబర్ 5, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పురపాలక సంఘ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం గడ్డం వెంకటస్వామి, మాజీ కేంద్ర మంత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ఆర్కెపి సూపర్ బజార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో స్వర్గీయ గడ్డం వెంకటస్వామి కాకా 95వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా పేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. అలాగే ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాకా జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. నిత్యం పేద అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే వారన్నారు. ఇప్పటికీ సింగరేణి బతికుందంటే దానికి కారణం వెంకటస్వామి1990లో సింగరేణి అప్పుల్లో కూరుకుపోయినప్పుడు ఎన్ టి పి సి నుండి 400 కోట్ల రూపాయలు అప్పు తెచ్చి సింగరేణిని కాపాడిన ఘనత వెంకటస్వామికె దక్కుతుందని అన్నారు. తుపాకీ తూటాలను సైతం లెక్కచేయకుండా స్వాతంత్ర ఉద్యమంతో పాటుగా తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలల్లో పోరాటం చేసిన మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర చైర్ పర్సన్ కళ, కమిషనర్ ఎన్.మురళీ మేనేజర్ డి.స్వామి,పుర కౌన్సిల్ సభ్యులు,కో-ఆప్షన్ సభ్యులు, రెవెన్యూ అధికారి ఎ.సతీష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## దేవి శరన్నవ రాత్రులు



**టీ మీడియా, అక్టోబర్ 5,ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని దేవాలయలలో మండపాలలో దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా పట్టణంలో వివిధ రూపాలలో అమ్మవారు కొలువుదీరినది. పట్టణంలోని రాఘవేంద్ర స్వామి ఆలయంలో బంగారు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో , ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో పిన్లంచర్ల బంగారు భాస్కర్ ఆధ్వర్యంలో, శివ భక్తుల ఆధ్వర్యంలో బాల పరమేశ్వర స్వామి దేవాలయంలో, రాజ వీధి యూత్ ఆధ్వర్యంలో కోట్ల అంజనేయ స్వామి దేవాలయంలో మరియు తొమ్మిదో వార్డులో కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారు వివిధ రూపాలలో కొలువుతీరినది. ఉదయం సాయంత్రం భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న అమ్మవార్లు. పూజకూ విచ్చేసిన వారికి అన్నప్రసాదాలు పెడుతున్నారు. ప్రతి మండపం దగ్గర రాత్రి 8 గంటల సమయం నుండి మహిళలు బతుకమ్మ ఆట ఆడుతున్నారు. దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా ప్రతి వీధిలో భక్తి పాటలతో బతుకమ్మ పాటలతో భక్తి పారవశ్యంతో మునిగి తేలుతున్నారు.

## మున్సిపల్ సిబ్బంది మృతి పట్ల సంతాపం

- మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి



**టీ మీడియా, అక్టోబర్ 5, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెనిమిళ్ళ మున్సిపల్ సిబ్బంది శంకర్ అనారోగ్య రీత్యా చనిపోయిన విషయం తెలుసుకున్న పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వారి భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ప్రభుత్వపరంగా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపూర్ సహదేవుడు, జనంపేట మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 2.114 కేజీల గంజాయి పట్టివేత



**టీ మీడియా, అక్టోబర్ 5, మహానంది:**
మహానంది మండలం అయ్యన్నగర్ తెలుగంగ కాలువ వద్ద 2.114 కేజీ ల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మహానంది ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన కంపరాజు సునీల్ కుమార్ గాజులపల్లె గ్రామంలో నివాసం ఉంటున్నాడని, అతని వద్ద నుంచి 2.114 కేజీ ల గంజాయిని శుక్రవారం సాయంత్రం స్వాధీనం చేసుకుని, మహానంది తహసిల్దార్ రమాదేవి సమక్షంలో హాజరు పరిచి అరెస్టు చేయడం జరిగిందన్నారు. నంద్యాల మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు. ఇతను రవాణా మార్గం ద్వారా అరకు, విశాఖపట్నం వెళ్లి అక్కడ తెచ్చుకొని నంద్యాలలో అమ్ముతుంటాడని అతను తెలిపాడని అన్నారు.



## స్లాబ్ నిర్మాణానికి ఆరు లక్షల విరాళ

**టీమీడియా, అక్టోబర్ 5,గుమ్మడిదల:**
మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న రెడ్డి సంఘం భవనం స్లాబ్ నిర్మాణానికి సంబంధించిన రెడ్డి మిక్స్ మెటీరియల్ కు గుమ్మడిదల గ్రామ మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి కుమారులు సిజిఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ట్రస్ట్ వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి ఆరు లక్షల రూపాయల చెక్కును రెడ్డి సంఘం అధ్యక్షులు జగ్గారెడ్డి, బాల్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చిమ్ముల దేవేందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి రవీందర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి మల్లారెడ్డి రవీందర్ రెడ్డి ,చంద్రారెడ్డి, మల్లారెడ్డి, రామ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి ,మహేష్ రెడ్డి ,శ్రీధర్ రెడ్డి, మల్లారెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి



**టీ మీడియా, అక్టోబర్ 5, మహానంది:**
ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలనిమహానంది ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని పెద్దమ్మ అరుగు వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా,దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకొని ఫ్రీ గిఫ్ట్ అంటూ మోసం చేసే అవకాశం ఉందన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో పడి నిలువుదోపిడికి గురయ్యే అవకాశం ఉందని, డబ్బులు పోయాక బాధపడడం కంటే అవగాహనతో వ్యవహరించి జాగ్రత్త పాడాలని తెలిపారు. తెలియని మొబైల్ నంబర్స్ నుండి మీ బ్యాంకు అకౌంట్ బ్లాకైందని, మీ పాన్‌కార్డు నంబర్,ఆధార్ నంబర్ అప్‌డేట్ చేసుకొనేందుకు ఈ లింక్ క్లిక్ చేయండి అని సందేశాలు వచ్చినప్పుడు జాగ్రతగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎటువంటి,తెలియని లింకు లను ఎట్టిపరిస్థితులలో క్లిక్ చెయ్యవద్దన్నారు. ఎవరితోనూ మీ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దన్నారు. ఎస్ఐ వెంట మహానంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హైడ్రాకు చట్టబద్ధత.. గెజిట్ విడుదల



**టీ మీడియా, అక్టోబర్ 5,హైదరాబాద్:**
హైడ్రాకు ఫుల్ పవర్స్ వచ్చేశాయి. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సంతకం చేయగా తాజాగా అందుకు సంబంధించిన గెజిట్ విడుదలైంది. హైదరాబాద్ లో చెరువులు, నాలాలు, కుంటలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను హైడ్రా కూల్చివేస్తున్న విషయం తెలిసిందే. అయితే చట్టబద్ధత లేదంటూ విమర్శలు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం దానికి పూర్తి అధికారాలు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలో ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని హైడ్రా పరిధిలో చేర్చారు. హైడ్రా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విభాగం, విపత్తు నిర్వహణ విభాగాలు ఇప్పటికే పనిచేస్తుండగా.. ఆర్డినెన్స్‌తో మరిన్ని కీలక అధికారాలు హైడ్రాకు దఖలు పడ్డాయి. ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఇటీవలే పలువురు ఉన్నతాధికారులు సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది.

మొదటి పేజీ తరువాయి.....

## తిరుమల ప్రశాంతత .. నమ్మకం కాపాడుదాం

ప్రణాళికతో పనిచేయాలన్నారు. బయో డైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.



**వీఐపీ హడావిడి తగ్గాల్సిందే..**
తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదని అధికారులకు సీఎం సూచించారు. కొండపై ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉండాలి తప్ప హంగూ ఆర్భాటం, అనవసర వ్యయం వద్దన్నారు. భక్తుల పట్ల టీటీడీ సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని, దేశ విదేశాల నుంచి తిరుమలకు వచ్చేవారికి సముచిత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

భక్తులు సంతృప్తితో, ఆధ్యాత్మిక అనుభూతితో తిరుమల పర్యటన ముగించుకుని వెళ్లాలనే రీతిలో టీటీడీ చర్యలు ఉండాలని సూచించారు. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపరచాలన్నారు. తిరుమల పేరు తలిస్తే%గో%.ఏడుకొండల వైభవం, ఆధ్యాత్మిక మాత్రమే చర్చకు రావాలి. ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో శ్రీవారి సేవ (స్వచ్ఛంద సేవను )మరింత బలోపేతం చేయాలి. తద్వారా భక్తులకు సేవకుల ద్వారా చక్కటి సేవలు అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

**రివర్స్ టెండర్స్ రద్దు**
గత ఐదేళ్లుగా అమలవుతున్న రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈఓ శ్యామలరావు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల పర్యటన ముగిసిన వెంటనే ఈ ఉత్తర్వులు వెలువడటం గమనార్హం.

## ఎగ్జిట్ పోల్స్..హర్యానాలో కాంగ్రెస్ హవా

అవకాశం ఉందని తెలిపింది. అయితే, ఆర్టికల్ 376 ఎత్తిన తర్వాతన తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీకి మెజారిటీ వచ్చే అవకాశం లేదని.. నేషనల్ కాన్ఫరెన్స్ మాత్రం అతిపెద్ద పార్టీగా నిలచే అవకాశాలున్నట్లు పేర్కొంది. హర్యానాలో 90, జమ్మూ కశ్మీర్‌లో 90 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి.




**హర్యానా ఎగ్జిట్ పోల్స్ ఇలా..**
పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం.. కాంగ్రెస్‌కు 55, బీజేపీకి 26, ఐఎన్ఎల్డీ 2-3, బీజేపీకి ఒక స్థానంలో గెలిచే అవకాశాలున్నాయని చెప్పింది. సట్టా బజార్ సర్వేలో కాంగ్రెస్ 50, బీజేపీ 25 సీట్లు వస్తాయని.. ఏబీపీ-సీ ఓటర్ సర్వేలో బీజేపీకి 78, కాంగ్రెస్ 8కి వస్తాయని తెలిపింది. న్యూస్ 18-ఐపీఎస్ఓఎస్ సర్వేలో బీజేపీ-75, కాంగ్రెస్-10 వస్తాయని తెలిపింది.

**జమ్మూ కశ్మీర్..**
పీపుల్స్ పల్స్ సర్వేలో జేకేఎన్-సీ 33-35, బీజేపీ 23-27, కాంగ్రెస్ 13-15, జేకే పీడీపీ 7-11, ఏఐపీ 0-1, ఇతరులు 4-5 నుంచి సీట్లు గెలిచే అవకాశాలున్నాయని చెప్పింది. రిపబ్లిక్ మాట్రిజ్ సర్వే ప్రకారం.. బీజేపీకి 25, కాంగ్రెస్‌కు 12, ఎన్సీకి 15, పీడీపీకి 28, ఇతరులు ఏడు స్థానాల్లో గెలుస్తారని చెప్పింది. ఇండియా టుడే-సీ ఓటర్ సర్వేలో ఎన్సీ కూటమికి 11-15, బీజేపీ 27-31, పీడీపీ 0-2, ఇతరులు 0-1 సీట్లు వస్తాయని పేర్కొన్నది.

## చంద్ర ఘంట దుర్గా అలంకారంలో కామేశ్వరి అమ్మవారు..



**టీ మీడియా, అక్టోబర్ 5, మహానంది:**
ప్రముఖ శైవక్షేత్రం మహానంది పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రుల వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రులలో మూడవ రోజు క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారు చంద్ర ఘంట దుర్గ అలంకారంలో మయూర వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం క్షేత్రంలో ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి, ఉభయ దాతలచే చండి హొమం, నవదుర్గల హొమాలు, గణపతి హొమములు రిత్వికులు వేద మంత్రోచ్ఛరనలతో భక్తితో నిర్వహించారు. క్షేత్రంలో సాయంత్రం సమయంలో సహస్ర దీప అలంకరణ, అనంతరం గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు, ఆలయ అధికారులు, సిబ్బంది భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత నీరు తాగి 500 మందికి అస్వస్థత



**టీ మీడియా, అక్టోబర్ 5, ఉడుపి:**
కలుషిత నీరు తాగి 500 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన కర్ణాటక రాష్ట్రం ఉడుపి జిల్లాలో చోటు చేసుకుంది. అస్వస్థతకు గురైన వారిలో ఎవరి పరిస్థితి విషమంగా లేదని జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఉప్పుండాలో స్థానిక ఓవర్‌హెడ్ ట్యాంక్ నుంచి సరఫరా చేసిన నీరు తాగి దాదాపు 500 మందికిపైగా అస్వస్థతకు గురైనట్లు అధికారులు తెలిపారు. 'ఉడుపి జిల్లాలోని ఉప్పుండాలో స్థానిక ఓవర్‌హెడ్ ట్యాంక్ నుంచి సరఫరా చేసిన కలుషిత నీటిని తాగి 500 మందికి పైగా అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన వారిలో ఎవరి పరిస్థితీ విషమంగా లేదు. రెండు వార్డులకు సరఫరా చేస్తున్న నీటిలో నీటి ద్వారా వ్యాపించే సాల్మొనెల్లా బాసిలరీ స్ట్రెయిన్‌లు ఉన్నట్లు గుర్తించాం' అని జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ గదాద్ తెలిపారు.

## కోడిపందాల స్తావరాలపై పోలీసులు దాడి



**టి మిడియా అక్టోబర్ 5,ఆత్మకూర్:**వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలాం లో ఈరోజు సాయంత్రం ఆరేపల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో కృష్ణ నది దగ్గర కొంతమంది వ్యక్తులు కోడిపందాలు ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఆత్మకూరు ఎస్సై నరేందర్ మరియు వారి సిబ్బంది యుగంధర్ ,వెంకటన్న గౌడ్, బాలరాజు, %గాంఅ% బీచుపల్లి గార్లతో కలిసి ఆకస్మికంగా కోడిపందాల స్థావరంపై దాడులు చేసి 12 మంది వ్యక్తులను, 10 బైకులు, 9 సెల్ ఫోన్లు, 11.590/-రూపాయలను 8 కోడిపుంజులను స్వాధీనం చేసుకొని పై వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎవరైనా కోడిపందాలు కానీ, పేకాట కానీ, అక్రమ ఇసుక రవాణా కానీ, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా కానీ చేసినట్లయితే వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది.

## రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోంది : రాహుల్ గాంధీ



**టీ మీడియా, అక్టోబర్ 5,ఢిల్లీ :**
బీజేపీ ప్రభుత్వం ప్రజలను భయపెట్టడంతో పాటు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మహారాష్ట్ర లోని కొల్హాపూర్‌లో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. సింధుదుర్గ్ జిల్లాలోని రాజ్‌కోట్ కోటలో 35 అడుగుల శివాజీ విగ్రహం కుప్పకూలిన ఘటనను ఉద్దేశిస్తూ.. బీజేపీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "ప్రజలను భయపెడుతూ, రాజ్యాంగాన్ని, ఆయా సంస్థలను నాశనం చేస్తూ.. ఇప్పుడు ఛత్రపతి శివాజీ ఎదుట తలవంచి నమస్కరించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు. శివాజీ అందించిన సందేశం దేశమంతటికీ వర్తిస్తుంది. ఛత్రపతి, షాహూ మహరాజ్ లాంటి యోధులు లేకపోయి ఉంటే.. నేడు మనకు రాజ్యాంగం ఉండేది కాదు" అని ప్రధాని మోడీ ని ఉద్దేశిస్తూ రాహుల్ వ్యాఖ్యానించారు.

**శివాజీ విగ్రహం కూలిన ఘటన.. నా తలవంచి క్షమాపణలు చెప్తున్నా: మోడీ**
కాగా.. భారీ వర్షాల కారణంగా ఈ ఏడాది ఆగస్టులో రాజ్‌కోట్ కోటలో 35 అడుగుల శివాజీ విగ్రహం కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. నాణ్యతా లోపం కారణంగా విగ్రహం కూలిపోయిందంటూ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేశాయి. ఈ ఘటన చోటుచేసుకున్న తర్వాత రాష్ట్రంలో పర్యటించిన ప్రధాని మోడీ.. శివాజీకి తల వంచి క్షమాపణలు తెలియజేశారు. మనకు ఈ దైవం కంటే గొప్పది ఏమీ లేదన్నారు. తాజాగా కొల్హాపూర్‌లో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాహుల్.. నాడు ప్రధాని ప్రసంగాన్ని ఉద్దేశిస్తూ తీవ్ర విమర్శలు గుప్పించారు.

